క్లుప్తంగా

పట్టణంలో పారిశుద్ధ్యం

మంగళగిరి: పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు శనివారం పలుచోట్ల చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కమిషనర్ అలీం బాషా తెలిపారు. పదిరోజులుగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

రేపు మహాజన సభ

ఫిరంగిపురం: మండలంలోని బేతపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు పర్సన్ ఇన్‌చార్జి నిరంజన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 1 1గంటలకు నిర్వహించే సమావేశానికి సంఘ సభ్యులు తప్పక హాజరుకావాలని చెప్పారు. పలు అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడికొండ: మోతడక ఫీడర్ పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ కె.రవికుమార్ శనివారం తెలిపారు. మోతడక, నిడుముక్కల, బేజాత్‌పురం, లచ్చన్న గుడిపూడి, పాములపాడు, ముక్కామల, పలు గ్రామాల్లో కొత్త లేన్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు.

క్లౌడ్ డేటా భద్రతకు ఫలించిన పరిశోధన



తాడేపల్లిరూరల్ : వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యుడు పువ్వాగ నగేష్ క్లౌడ్ డేటాను భద్రపరచడంలో సరికొత్త టెక్నాలజీకి శ్రీకారం చుట్టినట్లు సీఎస్ఈ ఉప విభాగాధిపతి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు శనివారం తెలిపారు. క్లౌడ్ డేటా చౌర్యానికి గురి కాకుండా చేసిన పరిశోధనలో పువ్వాగ నగేష్ విజయం సాధించారని చెప్పారు. దీంతో క్లౌడ్ డేటా భద్రత విషయంలో నీలినీడలు తొలగినట్లయిందన్నారు. డేటా సమగ్రత, ప్రామాణీకరణ కోసం సమగ్ర ప్రోటోకాల్ అనే అంశంపై పరిశోధన నిర్వహించారని చెప్పారు. నగేష్‌కు కేఎల్‌యూ నుంచి పీహెచ్‌డీ లభించిందని పేర్కొన్నారు. సహ అధ్యాపకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



తాడికొండ: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు మార్చిలోగా పూర్తి చేసుకోవాలని తహసీల్దారు కె.నాసరయ్య సూచించారు. శనివారం పొన్నెకల్లు గ్రామంలోని జగనన్న కాలనీలో 'మన ఇల్లు – మన గౌరవం' గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం సత్వరమే పూర్తి చేసేందుకు ఆదేశాలిచ్చిందన్నారు. ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గృహనిర్మాణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ జయంతి కార్యక్రమం



తాడేపల్లిరూరల్ : దిశ విద్యార్థి సంఘం, నవజవాన్ భారత్ సభ ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతిని ఎంటీఎంసీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవజవాన్ భారత్ సభ సభ్యులు డాక్టర్ ఎస్. సురేష్, నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వీసం వెంకట ప్రసాద్, దిశ విద్యార్థి సంఘం సభ్యులు అమూల్య భగత్ సింగ్ జీవితంలోని వివిధ కోణాలను స్పృశిస్తూ ఆయన త్యాగం నుంచి నేర్చుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. వివిధ పాఠశాలలు, కాలేజీలలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇతర కళాశాల ఉపాధ్యాయులు, నరసింహ, వెంకటేష్, బాజీ, వంశీ, సెరీనా, నూతక్కి శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాబుకు ప్రాయశ్చిత్తం కలిగించు స్వామి

- దేశ రాజకీయాల్లో పాపాల హీనుడు చంద్రబాబు
- వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త వేమారెడ్డి
- ఆలయాల్లో పూజలు నిర్వహించిన పార్టీ శ్రేణులు



శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొడుతున్న సమన్వయకర్త వేమారెడ్డి

మంగళగిరి: దేశ రాజకీయాల్లో పాపాల హీనుడు సీఎం చంద్రబాబు నాయుడని, ఆయన పాపాలకు శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ప్రాయశ్చిత్తం కలిగించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి కోరారు. తిరుపతి లడ్డూ ప్రసాదం పవిత్రను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు ప్రాయశ్చిత్తం కలిగించాలని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. రాజకీయ దుర్బుద్ధితో లడ్డూపై చంద్రబాబు వ్యాఖ్యలు దుర్మార్గన్నారు. ఎన్నికల హామీలు సూపర్ సిక్స్ నెరవేర్చలేని చంద్రబాబు.. ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ఆరిపోయే దీపమని, అలాంటి వ్యక్తిని నమ్మి రాజకీయాలు చేస్తే బీజేపీ మునగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, అధికార ప్రతినిధి పాలేటి కృష్ణవేణి, మల్లవరపు సుధారాణి, తాడేపల్లి రూరల్ జేసీఎస్ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మేకా వెంకటరామిరెడ్డి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు సంకె సునీత, మాజీ కౌన్సిలర్లు మాబు, విజయశ్రీ, గోరె బాబు, మాచర్ల అబ్బు, సీనియర్ నాయకులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మేకల పాంబశివరావు, చిర్రావూరు బాబ్జి, మేకా అంజిరెడ్డి, ఆదామ్, రామకృష్ణ, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, కృష్ణ కిషోర్, తాడేపల్లి పట్టణ ఎస్సీ విభాగం అధ్యక్షుడు మదిగొండ ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనిల్, మధు, జంగా నాగిరెడ్డి పాల్గొన్నారు. అలాగే మండలంలోని ఆత్మకూరు ఆలయంలో పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మానెం నాగేశ్వరరావు, బళ్ళా పున్నయ్య, జాలాది నాగేశ్వరరావు, వెంగల విజయ్, బొమ్ము సాంబిరెడ్డి, జాలాది ప్రేమ్ చంద్, రంగిశెట్టి శివనాగేశ్వరరావు, బొర్రా సాంబయ్య, గాలి సాంబయ్య, నీలగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు



కుంచనపల్లి బైపాస్ రోడ్‌లో వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో పూజల అనంతరం నాయకులు

చంద్రబాబుకు సద్బుద్ధి కలగాలి

తాడేపల్లిరూరల్ : సీఎం చంద్రబాబునాయుడు తన వంద రోజుల పరిపాలనలో అరాచకాలను, మోసాలను కప్పిపుచ్చుకునేందుకు చివరకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిదంటూ చేసిన అపవిత్ర వ్యాఖ్యలను వైఎస్సార్ సీపీ నాయకులు ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు దేవస్థానాల్లో శనివారం చంద్రబాబు నాయుడు సద్బుద్ధి అనుగ్రహించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, కోదండ రామాలయంలో వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయ కర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. అనంతరం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ ఉన్న అర్చకుల చేత వెంకటేశ్వర స్వామి చరిత్రను అందరికీ తెలిసేవిధంగా మాట్లాడించారు. పార్టీ తాడేపల్లి జేసీఎస్ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎండి గోరె, సింకా గంగాధర్, మాచర్ల అబ్బు, దర్శి విజయశ్రీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు బాలసాని అనిల్, ముదిగొండ ప్రకాష్, బత్తుల దాసు, ఎలీషా, ఉండ్రు కళ్యాణ్, గేలయ్య, వైఎస్సార్ సీపీ మహిళా సంఘం నాయకురాలు పాలేటి కృష్ణవేణి పాల్గొన్నారు.

కుంచనపల్లిలో..

వైఎస్సార్ సీపీ తాడేపల్లి రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి రూరల్ మాజీ అధ్యక్షులు పాటిబండ్ల కృష్ణమూర్తి, మిరియాల రాంబాబు, గొడవర్తి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ విజయేంద్రరావు, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి, సాంబిరెడ్డి, తిరుమల రెడ్డి, శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉండవల్లిలో..

ఉండవల్లిలో రెడ్ల బజార్‌లో ఉన్న రామాలయంలో ఉండవల్లి అధ్యక్షుడు దంటు గోవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు కళ్లం పిచ్చిరెడ్డి, మున్నంగి వీర శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల హనుమంతరావు, ప్రసాద్, బత్తుల ఏడుకొండలు, తమ్మా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం పాదయాత్ర చేస్తూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ తాడేపల్లి జేసీఎస్ కన్వీనర్ అనిల్, సుకుమార్ పాల్గొన్నారు.

యర్రబాలెంలో..

యర్రబాలెం శివాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. షేక్ బుడేమియా, దానబోయిన నాగయ్య, ఆకుల శంకర్, నాయుడు ముసలయ్య, చిల్లపల్లి శ్రీరాములు, షేక్ బాషా, షేక్ గౌస్, పాలాకుల జయశ్రీ, లేళ్ళ శివ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో వైఎస్సార్ సీపీ నాయకుల పూజలు



వేమవరంలో పూజలు చేస్తున్న నాయకులు

ఫిరంగిపురం: తిరుపతి లడ్డు కల్తీ జరిగిందంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై కూటమి నేతలు ఆరోపణలు చేశారు. వాటిని ఖండిస్తూ మండలంలోని ఆలయాల్లో పార్టీ నాయకులు శనివారం పూజలు చేశారు. దేవుడా చంద్రబాబు పాపాల నుంచి రాష్ట్ర ప్రజలను కాపాడాలని వేడుకొన్నారు. ఫిరంగిపురంలోని వేణుగోపాలస్వామి ఆలయం, వేమవరంలోని వెంకటేశ్వరస్వామి మందిరంలో పూజలు చేశారు. కమలారెడ్డి, హేమలతారెడ్డి, జ్యోతి , శివకుమారి, ఇందిర, విజయలక్ష్మి, సుప్రియ, విజయ సాయిరెడ్డి, పిల్లుట్ల బాబూరావు, పి.శ్రీనివాసరెడ్డి, ఎం.సుధాకరరెడ్డి, ఎం.శివకుమారి, కోటిరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, రత్నారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఇది మంచి పద్ధతి కాదు

తాడికొండ: కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వైభవాన్ని, తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చంద్రబాబు మాట్లాడటం మంచి పద్ధతి కాదని విశ్రాంత ఐటీ కమిషనర్ మేకతోటి దయాసాగర్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ జరిగిందని, కావాలనే రాజకీయ దుర్బుద్ధితో మాట్లాడిన చంద్రబాబు భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. లాం శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గుర్రా వెంకటేశ్వర రెడ్డి, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ దాసరి రాజు, రావూరి నరేష్, షేక్ మీర్జావలి, షేక్ సాధిక్, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.



ఉండవల్లిలో పూజల అనంతరం వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



యర్రబాలెం శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు



ఉండవల్లిలో గుర్రం జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నేతలు



జాషువా గురించి వివరిస్తున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి



జాషువా చిత్రపటానికి నివాళి

తాడేపల్లిరూరల్ : రచయిత, కవి, సాహితీ కారుడు గుర్రం జాషువా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉండవల్లిలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజా సంఘాల నేతలు ఎం. రవి, ఈమని రామారావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అభ్యుదయ భావాలతో సమ సమాజం కోసం నిరంతరం పాటుపడిన నవయుగ కవితా చక్రవర్తి గుర్రం జాషువా అని అన్నారు. ప్రజా సంఘాల నేతలు ఎం.భాస్కరయ్య, సీహెచ్ సుందరరావు, ఆర్.వి. రాఘవయ్య, ఎస్. ఇమ్మానియేలు రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

- దుగ్గిరాలలో గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న గుర్రం జాషువా విగ్రహానికి జాషువా కళా పరిషత్ అధ్యక్షుడు పెద్దేటి యోహాను, గౌరవ సలహాదారు షేక్ సుభాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుగుణరాజు, బుజ్జీ, జాఫర్, చీలా రమేష్, మాణిక్యరావు, సుందరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.
- దుగ్గిరాలలో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుర్రం జాషువా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, ఉన్నం బాబూరావు, బి.అమ్మిరెడ్డి, శివనాగేశ్వరరావు, బుజ్జి బసవయ్య, వెంకయ్య, ఏలియా పాల్గొన్నారు.
- గుర్రం జాషువా 129 జయంతి వేడుకలను శనివారం తాడేపల్లి అంబేడ్కర్ కాలనీలోని (యానాదుల కాలనీలో) ప్రభుత్వ పాఠశాలలో గుర్రం జాషువా సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఇన్‌కమ్‌టాక్స్ అధికారి మోహిత్ కుమార్ సిన్హా, ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథులుగా విచ్చేసి జాషువా చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహితీ లోకంలో గుర్రం జాషువా దిగ్గజ వ్యక్తిగా నిలిచిపోయారన్నారు. గుర్రం జాషువా సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు దర్శనపు శామ్యూల్, తుడిమెల్ల వెంకటయ్య, కోశాధికారి బుల్లిబాబు, డైరెక్టర్ పెరికె బాబు, సభ్యులు బూదాల ద్రాక్షావల్లి, సర్వేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. రాజకుమారి, ఉపాధ్యాయులు కె. రాంబాబు పాల్గొన్నారు.

గుర్రం జాషువాకు ఘన నివాళి

మంగళగిరి: కవి చక్రవర్తి గుర్రం జాషువా ఆదర్శప్రాయుడని బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధులు కొనియాడారు. జాషువా జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. నాయకులు కేశన శంకరరావు, కుమ్మరి క్రాంతికుమార్, మహేష్, హనుమంతరావు పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలపై పోరాడిన జాషువా

తాడేపల్లిరూరల్ : అక్షరమే ఆయుధంగా మూఢ నమ్మకాలపై పోరాడిన వ్యక్తి గుర్రం జాషువా అని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి. రమాదేవి అన్నారు. శనివారం వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుర్రం జాషువా 129 జయంతి వేడుకలను అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాదేవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జాషువాపై వ్యాస రచన పోటీలు నిర్వహించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు టి. శ్రీదేవి, ఐద్వా నాయకురాలు అమలాశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు పి. బుజ్జిబాబు, కాకుమాను జోజప్ప, కె. వెంకటేశ్వరరావు, శరత్ చంద్ర, శ్రీనివాసరావు, ఆనంద్ రావు, రామచంద్రారెడ్డి, శ్రీదేవి, విజయ్ కుమారి పాల్గొన్నారు.

మంచి, చెడు స్పర్శలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వర్సిటీ ఆచార్యులు డాక్టర్ ప్రవీణ

తాడేపల్లిరూరల్ : వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ సీఎస్ ఐటీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ పరిధిలోని నూతక్కి జెడ్పీ ఉన్నత పాఠశాల బాలికలకు మంచి, చెడు స్పర్శల పట్ల అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్‌యూ ఆచార్యులు డాక్టర్ ప్రవీణ బాలలపై శారీరక, మానసిక, లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో వంటి పటిష్టమైన చట్టాల ద్వారా శిక్షించవచ్చన్నారు. ఎవరైనా చెడు ప్రవర్తనకు పాల్పడితే ధైర్యంగా ఎదుర్కొని, తల్లి దండ్రులకు తెలియపరచాలని చెప్పారు. పెదపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పౌష్టికాహారంపై విద్యార్థులకు బీఎస్ఏ వలంటీర్లు అవగాహన కల్పించారు. వాలంటీర్లను యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్రామ్, విద్యార్థి విభాగాధిపతి డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లా ఖాన్, సీఎస్ ఐటీ విభాగాధిపతి డాక్టర్ కె.అమరేంద్ర, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ డి.ఉషారాణి, డాక్టర్ సీహెచ్ నాగమణి అభినందించారు.

'మణిపాల్' వైద్యుల వరల్డ్ హార్ట్ డే ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న మణిపాల్ హాస్పిటల్ వైద్యులు

తాడేపల్లిరూరల్: మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని మహానాడు వద్ద ఉన్న మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బులపై అవగాహన కల్పించేందుకు శనివారం వాకథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ గుండె వైద్యులు డాక్టర్ ఎన్.మురళీకృష్ణ మాట్లాడుతూ నడకతోనే గుండెకు దీర్ఘాయువు సాధ్యపడుతుందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా.. ప్రపంచాన్ని చుట్టుముడుతున్న గుండె సంబంధిత వ్యాధులకు శరీర శ్రమ లేకపోవడమే ప్రధాన కారణమన్నారు. నడక, ఈత, సైక్లింగ్ తదితర శారీరక శ్రమ ద్వారా గుండెను దీర్ఘకాలం పాటు ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని చెప్పారు. క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ ప్రస్తుత జీవనశైలిలో చాలా మంది చిన్న వయసులోనే గుండె జబ్బులతో తమ జీవితాన్ని కోల్పోతుండడం బాధాకరమన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె జబ్బులపై అవగాహన పెంచాలనే ఉద్దేశంతో వాకథాన్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నర్రా సందీప్, దిలీప్ రట్టి, లక్ష్మీ నవ్య, శ్రీనివాస్ బాబు, సమరసింహారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటేశ్వరరావు

ఫిరంగిపురం: జగనన్న లే అవుట్లలో ఇప్పటి వరకు ఇంటి నిర్మాణాలు ప్రారంభించనివారు త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద జగనన్న లే అవుట్ల లబ్ధి దారులతో మన ఇల్లు – మన గౌరవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. అమీనాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణాలు ప్రారంభించిన వారు వచ్చే ఏడాది మార్చితో పూర్తిచేసుకోవాలని చెప్పారు. ఫిరంగిపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాల లబ్ధిదారులు త్వరితగతిన పూర్తిచేసుకోవాలన్నారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

మేడికొండూరు: తడి, పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని జెడ్పీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురకొండ నాగలక్ష్మీ అన్నారు. మేడికొండూరు మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ పాఠశాలలో ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు శనివారం నిర్వహించారు. సమితి కార్యదర్శి పుల్లూరి సాంబశివరావు, కో–ఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్, ఉపాధ్యాయులు బాల శేవరయ్య, జె.నాగేశ్వరరావు పాల్గొన్నారు. వ్యాసరచన, డ్రాయింగ్ ఫోటోలలో విజేతలకు ప్రోత్సాహక బహుమతులతో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ధ్రువపత్రాలు అందించడం జరుగుతుందని నిర్వాహకులు వివరించారు.

తుళ్లూరు సీఐకు ప్రశంసా పత్రం

తాడికొండ: తుళ్లూరు సీఐ గంగా వెంకటేశ్వర్లుకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన వర్షాలు, వరదల సమయంలో సీఐ తమ సిబ్బందితో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, పలువురిని ఒడ్డుకు చేర్చినందుకు అభినందించారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ దివ్య

మేడికొండూరు: మేడికొండూరు హౌసింగ్ ఏఈ దివ్య శనివారం సిరిపురం పంచాయతీ కార్యాలయంలో జగన్నన్న కాలనీ లే అవుట్ లబ్ధిదారులతో మన ఇల్లు–మన గౌరవం అనే కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుతో కలిసి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. మార్చి 2025 నాటికి అసంపూర్తిగా ఉన్న గృహాలు మొత్తం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు మరిపూడి రాంబాబు, పంచాయతీ కార్యాలయ సిబ్బంది జిలాని, జావిద్ పాల్గొన్నారు.

పోలీసు అధికారులకు ప్రశంసా పత్రాలు

మంగళగిరి: పట్టణ సీఐ వినోద్ కుమార్, రూరల్ ఎస్ఐ సీహెచ్ వెంకట్‌కు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఉత్తమ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలలో ప్రజలను, వాహనదారులను అప్రమత్తత చేయడంలో సీఐ, ఎస్ఐ సేవలను గుర్తించారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రాలను అందజేసి, అభినందించారు.